'పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి'

అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి



పద్మశాలి కవులకు సాహితీ పురస్కారాలను అందజేస్తున్న కందగట్ల స్వామి

కాచిగూడ: పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. అఖిల భారత పద్మశాలి సంఘం సాహిత్య విభాగం అధ్యక్షులు చిక్కా రామదాసు నేతృత్వంలో ఆదివారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో 'ఉగాది పద్మశాలి కవి సమ్మేళనం' నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సాహితీ వేత్తలు పాల్గొని తమ ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించారు. పద్మశాలి కవులకు, కవయిత్రులకు ఉగాది సాహితీ పురస్కారాలను కందగట్ల స్వామి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యంగా ఉండి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పుట్ట పాండురంగయ్య, వనం దుశ్యంతల, వనం విశ్వనాథం, వంగరి విష్ణు, ఆచార్య వంగరి త్రివేణితో పాటు 44 మంది కవులు, కవయిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ ఎన్నిక



ఆలయ చైర్మన్ బొట్టు శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఆలయ కమిటి సభ్యులు ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా బొట్టు శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ట్రెజరర్‌గా ఎం.రవికుమార్, జాయింట్ సెక్రటరీలుగా పి.రాహుల్, సురేష్, వినయ్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా విజయ్, బాబు, సలహాదారులుగా నర్సింహ్మ, సాయిగణేష్, శ్రీనునాయుడు, లక్ష్మీనారాయణ, గంగాధర్, పి.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సభ్యులుగా కిరణ్, రాకేష్, రాజేష్, నవీన్ లను ఎన్నుకున్నట్లు ఆలయ కమిటి ప్రతినిధులు తెలిపారు.

దంత సంరక్షణతో సంపూర్ణ ఆరోగ్యం



దంత పరీక్షలు నిర్వహిస్తున్న
డెంటల్ సర్జన్ డాక్టర్ నాగేశ్వర్‌రావు

ముషీరాబాద్: దంత సంరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని గాంధీ ఆసుపత్రి రిటైర్డ్ డెంటల్ సర్జన్ డాక్టర్ నాగేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం భోలక్‌పూర్‌లోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో 80 మంది చిన్నారులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలని, దంతాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. దంత వైద్యులు డాక్టర్ దేవరాజ్, డాక్టర్ ఆశోక్, డాక్టర్ కుసుమా భోగరాజు, హాస్టల్ వార్డెన్ భానుప్రియా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పద్మారావు ప్రచారం

సికింద్రాబాద్: బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే టీ.పద్మారావుగౌడ్ ఈ నెల 15 నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారాన్ని బౌద్ధనగర్ డివిజన్ పార్శిగుట్ట నుంచి ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో నాలుగుమార్లు విజయం సాధించిన పద్మారావుగౌడ్ అదే సెంటిమెంట్‌ను జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ పాటించి ఫలితాలు రాబట్టారు. ప్రస్తుతం ఆయన సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్‌ఎస్ నుంచి బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని సైతం ఇక్కడి నుంచే ప్రారంభిచనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు.

మారుతున్న రాజకీయం

- అంబర్‌పేటలో పార్టీలు మారుతున్న నేతలు
- అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌లోకి వెళితే తాజాగా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్న నేతలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో అందులో సైతం చేరికలు

అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకూ మారుతున్నాయి. రాజకీయ పార్టీల బలబలాలు తారుమారు అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న రాజకీయ వాతవరణం ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలకు ముందు శరవేగంగా మారుతుంది. నియోజకవర్గంలో ఆయా పార్టీల నేతలు ఎప్పుడు ఏ పార్టీలో చేరుతారో తెలియని పరిస్థితి ఉంది. ఈరోజు ఒక కండువా కప్పుకున్న నేత రేపు మారో పార్టీ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు ఆయా పార్టీలు సైతం పార్టీ మార్చేవారిని వెనుకడుకుండా ప్రోత్సహిస్తున్నారు. గల్లీ స్థాయి నాయకుల నుంచి కార్పొరేటర్‌గా బాధ్యతలు నిర్వహించిన స్థాయి నాయకుల వరకు పార్టీలు మారుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి నియోజకవర్గంలో మారిన్ని మార్పులు చోటు చేసుకుంటాయనడంలో సందేహం లేదు.

అప్పుడు బీఆర్‌ఎస్...ఇప్పుడు బీజేపీలోకి...

అసెంబ్లీ ఎన్నికలకు ముందు నియోజకవర్గంలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అధికార పార్టీ కావడంతో నేతలంతా బీఆర్‌ఎస్ వైపే మొగ్గు చూపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో బలమున్న బీజేపీ పార్టీని టార్గెట్ చేసి బీఆర్‌ఎస్ లోకి చేర్చుకున్నారు. తాజాగా బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో బీజేపీ,కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. మెజార్టీ నేతలు బీజేపీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. బీజేపీలోంచి వెళ్లిన నేతలు సైతం తిరిగి మాతతృ పార్టీలో చేరేందుకు మంతనాలు సాగిస్తున్నారు. అందుకు తగినట్లుగా కేంద్రమంత్రి, సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి కిషన్‌రెడ్డి సహితం ప్రోత్సహిస్తున్నారు. అందుకు శనివారం కాచిగూడ మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా పార్టీలో చేరడం నిదర్శనం.

బలపడేందుకు...

నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ఇప్పటివరకు బలమైన క్యాడర్ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీ కూడా కొంత బలంగా మారింది. మూడు దఫాలుగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించడంతో నియోజకవర్గం ఆపార్టీకి కంచుకోటగా మారింది. బీజేపీ నుంచి ఎవరు పోటి చేసినా 50 వేల ఓట్లు గ్యారెంటీ. ప్రస్తుతం బీఆర్‌ఎస్ ప్రభుత్వం లేకపోవడం కాంగ్రెస్ అభ్యర్థి స్థానికేతరులు కావడంతో అంబర్‌పేట నేతలు, ఓటర్లు సహితం బీజేపీ వైపే మొగ్గు చూపే అవకాశం లేకపోలేదు. బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి స్థానికి నేత కావడంతో ఇతర పార్టీల నేతలు సహితం బీజేపీ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

ట్రేడింగ్ పేరుతో మోసం

హిమాయత్‌నగర్: స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఓ వ్యక్తిని సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. నగర సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన మేరకు.. నగరానికి చెందిన ఓ వ్యాపారికి వాట్సాప్‌లో ట్రేడింగ్‌పై మెసేజ్ వచ్చింది. దీంతో బాధితుడు వారు చెప్పిన విధంగా ట్రేడింగ్‌లో 20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టాడు. సైబర్ నేరగాళ్లు సృష్టించిన నకిలీ స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన వెబ్‌సైట్ నుండి బాధితుడికి ట్రేడింగ్ కోసం రూ.10లక్షలు లోన్ తీసుకోమన్నారు. బాధితుడు నిరాకరించినప్పటికీ తన ఫేక్ ట్రేడింగ్ అకౌంట్‌లో రూ.10 లక్షలు లోన్ తీసుకున్నట్లు సృష్టించారు. తాను విడతల వారిగా పెట్టుబడి పెట్టిన రూ.6 లక్షలా పది వేలు పెట్టుబడి పెట్టిన డబ్బు విత్ డ్రా చేసుకోవాలంటే లోన్ చెల్లించాలంటూ ఒత్తిడి చేశారు. దీంతో బాధితుడు మోసమని గ్రహించి నగర సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేశారు.

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



బీజేపీ నగర కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

కాచిగూడ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావ్ అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

- బీఆర్‌ఎస్ సీనియర్ నేత సునిల్ బిడ్లాన్ ఆధ్వర్యంలో కుద్బిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు.
- అంబేడ్కర్ జయంతి సందర్భంగా కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీసీసీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించారు.
- ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, గరిగంటి రమేష్, పులి జగన్ పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు నివాళి

నల్లకుంట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతిని నల్లకుంటలోని వాడవాడలా నిర్వహించారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎంహెచ్‌ఈయూ) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఫీవర్ ఆసుపత్రిలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీనికి హాజరైన టీఎంహెచ్‌ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలిగామ అశోక్ అక్కడ ఏర్పాటు చేసిన అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆసుపత్రి హెల్త్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ గౌడ్, టీఎంహెచ్‌ఈయూ నాయకులు అతుల్లా ఖాన్, మనోహర్, నజ్మా, జయసింహా, సునిల్, ప్రవీన్, ధనలక్ష్మి, భూలక్ష్మి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

- గాడ్గేబాబా దళిత్ సేవా సమితి(జీడీఎస్‌ఎస్) ఆధ్వర్యంలో నల్లకుంట సంజీవయ్యనగర్‌లో గల అంబేడ్కర్ శతాబ్ది భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు సి.కృష్ణా యాదవ్, జీడీఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవ్ రావు హాజరయ్యారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని తెలంగాణ గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌనీ బాలరాజుగౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్‌లు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, వివిధ డివిజన్‌ల కార్పొరేటర్లు, దళిత సంఘాలు అంబేడ్కర్ విగ్రహాలు, పూలమాలలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సత్కరిస్తున్న
పలువురు దళిత సంఘాలు, బీఆర్‌ఎస్ నేతలు



కుద్బిగూడలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న
ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



కృష్ణానగరలో అంబేడ్కర్ ఆశయసాధన కోసం కృషి చేసిన వారికి
జ్ఞాపికను అందజేస్తున్న కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు



రాంనగర్ చౌరస్తాలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు
అర్పిస్తున్న సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్



నారాయణగూడలో.. ఎస్.వెంకటస్వామి.



రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్



నివాళులర్పిస్తున్న తెలంగాణ గౌడ, కల్లుగీత
సంఘాల సమన్వయ కమిటి చైర్మన్ బాలగౌనీ



కాచిగూడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలు వేసి
నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సి.కృష్ణా యాదవ్



రాంనగర్ డివిజన్‌లో వి.శ్రీనివాస్‌రెడ్డి



నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ కె.రవిచారి



పాలమూరు బస్తీలో నివాళులు అర్పిస్తున్న
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్థసారథి



గోల్నాకలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో
కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



ఫీవర్ ఆసుపత్రి ఆవరణలో..



శ్రీరమణ చౌరస్తాలో దివ్యంగులతో కలిసి అంబేడ్కర్
జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



లింగపల్లిలో..



గోల్నాకలో..



వీఎస్‌టీ యూనియన్ కార్యాలయంలో ..

బీజేపీ మైనారిటీ మోర్చా ఇన్‌చార్జిగా ఐజాక్ రాజ్



నల్లకుంట: బీజేపీ మెదక్ పార్లమెంట్ నియోజక వర్గం మైనార్టీ మోర్చా ఇంచార్జిగా నల్లకుంటకు చెందిన ఆ పార్టీ మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ ఎం.ఐజాక్ రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అప్సర్ పాషా ఆయనకు నియామక పత్రం అందజేశారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించే బాధ్యత పౌరులందరిదీ

హిమాయత్‌నగర్: ప్రజాస్వామ్య భారత దేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తున్న బీజేపీని ఎన్నికల్లో ఓడించి దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యంగాన్ని, లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోనట్లయితే దేశ ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా మారుతుందని, అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలులో పెట్టడమే ఇందుకు నిదర్శనమని వారు హెచ్చరించారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కమిటీ పిలుపు మేరకు 'సేవ్ సెక్యులరిజం సేవ్ ఇండియా' అంశంపై ఆదివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో సదస్సు ఆప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కొత్వాల్ ఓబేదుల్లా, ప్రముఖ ఆర్థికరంగ విశ్లేషకులు డి.పాపారావు, టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ తదితరులు ప్రసంగించారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన

చిక్కడపల్లి: అంబేడ్కర్ ఆయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సభ గాంధీనగర్ డివిజన్‌లోని ఆంధ్రకేఫ్ చౌరస్తాలో వద్ద యువజన కాంగ్రెస్ నాయకుడు సాయికీర్త్ (బాబ్జీ) ఆధ్వర్యంలో జరిగింది. అంబేడ్కర్ ఆశయసాధనకు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీల పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి కృషి చేస్తుందని అన్నారు.

మహనీయుడు అంబేడ్కర్–ఎమ్మెల్యే ముఠాగోపాల్

పేదప్రజలు, అన్ని కులాలను, మతాలు దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేడ్కర్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ఉప్పల్: ఉప్పల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రగాయాలై మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ ప్రాంతానికి చెందిన చోటు కుమార్ సాహు (26) నాగోల్ మెట్రోస్టేషన్ పరిసర ప్రాంతంలో జ్యూస్ సెంటర్ నడుపుతాడు. ఆదివారం తన జ్యూస్ బండితో అద్దాకు వెళ్తుండగా.. నాగోల్ చెత్త ట్రాన్సిట్ పాయింట్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన చెత్త ట్రాలీ (ఏపీ 22 వై 8312) ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం 108 ద్వారా ఓ ప్రైవేట్ అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ.. మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఆలయాలను సందర్శించిన విశాఖ శారదా పీఠాధిపతులు



రాంగోపాల్‌పేట్: విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ఆదివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి దేవాలయం, గణపతి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారు కొత్తగా శ్రీచక్ర కుంకుమార్చన, అమ్మవారి సుప్రభాతం పూజలను భక్తుల సమక్షంలో ప్రారంభించారు. సాయంత్రం బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ మనోహర్‌రెడ్డి, చైర్మన్ పరమేశ్వర్ ఓడెల సత్యనారాయణ, ఈఓ వినోద్ పాల్గొన్నారు.

పూలే, అంబేడ్కర్‌కు ఘన నివాళి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుల నిర్మూలన సంఘం అధ్యక్షులు ఎండీ వాహిద్ మాట్లాడుతూ మహనీయులు సమాజం కోసం చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ ఆలోచన సమితి అధ్యక్షులు ఎంఏ.మాలిక్, సామాజికవేత్తలు గుత్త జోష్న, లక్ష్మీనాగేశ్వర్, రచయిత జూపాక సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి మోదీ సర్కార్ ఘనతే

కాచిగూడ: ప్రపంచంలో అగ్ర దేశాలతో పోటీ పడుతున్న భారత దేశం.. ముున్ముందూ ఇలాగే దూసుకెళ్లాలంటే మరోసారి నరేంద్రమోదీ ప్రభుత్వం రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బర్కత్‌పుర పార్కు వద్ద డాక్టర్ విజయ్ మోహన్, ఎస్.శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో వాకర్స్‌తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. దేశాభివృద్ధితో పాటు ప్రజల అభ్యున్నతి, సంక్షేమానికి మోదీ సర్కార్ ఆహర్నిశలు పాటుపడిందన్నారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ పాల్గొన్నారు.

దౌర్జన్యాలు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలి

ముషీరాబాద్: విద్యార్థులు సమాజంలో జరుగుతున్న దోపిడీ, దౌర్జన్యాలు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జార్జ్‌రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ పాలకులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని భ్రమలు విడి పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులను కోరారు. ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, ఆవుల ఆశోక్ పాల్గొన్నారు.